తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
21 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ఎన్నికల్లో సెక్టార్ అధికారుల బాధ్యతలు కీలకం

- పోలింగ్ కేంద్రాలు తనిఖీలు చేపట్టాలి
- ఎన్నికల విధులు అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్



**హుజూర్ నగర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి):** జిల్లాలో లోక్ సభ ఎన్నికలు -2024 నేపథ్యంలో సెక్టార్ అధికారుల బాధ్యతలు కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం లోకసభ ఎన్నికల సందర్భంగా హుజుర్నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధి లోని సెక్టార్ అధికారులు చేపట్టవలసిన కార్యక్రమాల విధివిధానాలపై హుజూర్ నగర్ లోని వెంకటేశ్వర పంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే తో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తరుచుగా తనిఖీలు చేసి సమస్యల పై దృష్టి సారించాలని సూచించారు. హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గానికి 29 మంది సెక్టార్ అధికారులను, 9 %ఖీూ% టీమ్ లు, 9 %వీజజ% టీమ్ లు, 3 %ూూ% టీమ్ లు, అలాగే 5 సరిహద్దు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. సెక్టార్ అధికారులు ఈవీఎం లను పోలీస్ ఎస్కార్ట్ వాహనం తోనే తరలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన అలాగే సౌకర్యాల ఏర్పాటు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిపాట్స్ లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదేవిదంగా అన్ని కేంద్రాలలో పోలింగ్ కు ముందు రోజు ఏర్పాట్లు చేయుట , పోలింగ్ రోజున మిగతా 2లో..



## మర్రిగూడ మండలం బిఆర్ఎస్‌కు భారీ షాక్

**బిఆర్ఎస్ కీలక నేత వీరమల్ల లోకేష్ గౌడ్ కాంగ్రెస్ లోకి**

**మర్రిగూడ, ఏప్రిల్ 20, జనం సాక్షి :** మర్రిగూడ మండల బిఆర్ఎస్ కు మరో భారీ షాక్, మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కీలక నేత వీరమల్ల లోకేష్ గౌడ్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మర్రిగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శీను, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస చంద్రశేఖర్, మండల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

# అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలి

- టీమ్స్ మరింత నిఘా పెంచాలి
- వ్యయ లెక్కలు పక్కాగా ఉండాలి
- నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన, ఖర్చులు పక్కాగా ఉండాలని నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ సూచించారు.సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న టీమ్స్, సహాయ వ్యయ పరిశీలకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు,ఎస్పీ రాహుల్ హెగ్డే , అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జీఎస్టీ, ఎక్సైజ్ కేసులు ఎక్కువగా నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని సూచించారు.పెయిడ్ ఐటమ్స్ , సోషల్ మీడియా ఐటమ్స్ రేట్ కార్డు ప్రకారం ఖర్చుని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని, అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జిల్లాలో మిగతా 2లో..

# ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డ ఆర్టీసీ కార్మికుడు

- అధికారుల వేధింపులేనని ఆరోపణ
- ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారలేదు
- యూనియన్లు లేక పోవడంతో దిక్కు తోచని స్థితిలో కార్మికులు
- ఇష్ట రాజ్యంగా అధికారులు - ఆర్టీసీ కార్మికుల ఆవేదన



**దేవరకొండ ఏప్రిల్ 20 జనంసాక్షి** అధికారుల వేధింపులు భరించలేక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డ సంఘటన దేవరకొండ డిపో పరిధిలో జరిగింది.ప్రభుత్వాలు మారిన మా తల రాతలు మారడం లేదని దేవరకొండ ఆర్టీసీ డిపో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో..



# భారీ మెజారిటీతో క్యామ మల్లేష్ ని గెలిపిద్దాం

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 20 (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీల పథకాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోని ప్రభుత్వం ఓట్లకోసం మళ్ళీ ఊరు ఊరు తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చింది ఆత్మకూరు మండల ప్రజలు సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఢిల్లీలో ప్రశ్నించే గొంతుకగా మనం చూడాల్సిన అవసరం ఉంది అని తెలిపారు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసింది ఏమి లేదు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానంలో రెడ్డిలకే టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సామాజిక వర్గానికి చెందిన వరినైనా నాకు భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ మిగతా 2లో..

## ఎన్నికల్లో సెక్టార్ అధికారుల బాధ్యతలు కీలకం



పోలింగ్ అధికారి, సిబ్బంది విధులు పూరించవలసిన పత్రాలపై అవగాహన కల్పించుట, 12డి ఫామ్ ను ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో 85 సంవత్సరాల పైన వయసున్న వృద్ధులకు, వికలాంగులకు అందచేయించాల్సిన బాధ్యతలు అలాగే హౌమ్ ఓటింగ్ సమయంలో ఓటింగ్ విధానాన్ని తప్పకుండ వీడియో రికార్డ్ చేయాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ యంత్రాలు సరిగా పనిచేయక పోతే వాటి స్థానంలో రిజర్వ్ లో ఉన్న యంత్రాలను ఉన్నతాధికారుల సూచనల మేరకు తరలించుట తదితర అంశాల పై సెక్టార్ అధికారులు విధులు నిర్వహించ వలసి ఉంటుందని ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో ముఖ్యులు సందర్శించినప్పుడు పి.ఓ డైరీ లో తప్పక రాయాలని సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, పోలింగ్ యంత్రాల నిర్వహణ తీరు తదితర అంశాలపై స్టేట్ మాస్టర్ ట్రైనర్ రమేష్ తో అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని సరిహద్దు చెకపోస్ట్ లలో నిరంతరం అన్ని వాహనాలు తనిఖీలు చేస్తున్నామని ఇప్పటి వరకు హుజుర్నగర్ అసెంబ్లీ పరిధిలో ఎక్సైజ్ శాఖ ద్వారా 106 కేసులు నమోదు చేశామని, 75 మందిని అరెస్ట్ చేశామని, 26.88 లక్షల రూపాయలు విలువ గల 6,699 లీటర్ల మద్యం సీజ్ చేశామని, అలాగే 16 వాహనాలు సీజ్ చేశామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి నాగేశ్వరావు, ఆర్.డి.ఓ శ్రీనివాసులు , ఎక్సైజ్ సూపరిటీడెంట్ లక్ష్మ నాయక్, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, ఎక్సైజ్ అదికారులు, సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ రమేష్, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో క్యామ మల్లేష్ ని గెలిపిద్దాం

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం జరిగింది వారి ఆశీర్వాదంతో ఆత్మకూరు మండల ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకగా అవకాశం ఇస్తే మీ తరపున కొట్లాడుతా అని అన్నారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బుడిద బిక్షమయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ వివిధ గ్రామల అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలి

హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సెగ్మెంట్ లలో మొత్తం 21 ఎంసీసీ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో 875 పోలింగ్ కేంద్రాల పరిధిలో 7,39,757 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. 86 మంది సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, 78 రూట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.సీ విజిల్ లో 19 దరఖాస్తులు అందగా 6 డ్రాప్ అవ్వగా, 13 పరిష్కరించబడనవని అన్నారు.గ్రీవెన్స్ ద్వారా 179 కేసులకు గాను 157 ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన 22 కేసులు కు సంబంధించిన బాధితులు ఆధారాలు చూపితే అందజేస్తామని చెప్పారు.ఐటి పరిధిలో 2 కేసులు ఉన్నాయని వివరించారు.మూడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో నియమించిన బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్లు వివరించారు.తదుపరి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వివిధ టీమ్స్ ద్వారా మూడు సెగ్మెంట్ లలో రూ.4 కోట్ల 60 లక్షలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 114 క్రిటికల్ ప్రాంతాలలో 160 పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా పెంచామని వివరించారు.కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు.కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రెటెడ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.




# ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డ ఆర్టీసీ కార్మికుడు



గత ప్రభుత్వం యూనియన్లు రద్దు చేయడంతో దిక్కు తోచని స్థితిలో తమ సమస్యల గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఓ ఆర్టీసీ కార్మికుడు ఆత్మహత్యయత్నం కు పాల్పడ్డాడు. పుట్టాంగండి గ్రామానికి చెందిన ఎం శంకర్ దేవరకొండ ఆర్టీసీ డిపోలో టిమ్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. దేవరకొండ డిపోలో డిఎం రాజీవ్ ప్రేమ్ కుమార్ మరియు అసిస్టెంట్ మేనేజర్ సైదులు వేధింపులు భరించలేక శనివారం పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకుంటున్నాని, డిఎం మరియు అసిస్టెంట్ మేనేజర్ వేధింపులే కారణమని సెల్ఫీ వీడియో ద్వారా తెలియపరిచి పురుగుల మందు తాగుతున్నాని ,ఆత్మహత్యయత్నం కి పాల్పడడు.తన కుమారుడి పరీక్ష కొరకు స్థానిక డిపో మేనేజర్ కి అసిస్టెంట్ మేనేజర్ కి సెలవు అడగగా వారు సెలవు ఇవ్వకపోగా ఇష్టం వచ్చినట్లు తమ జాతి పై దుర్భాషాలాడటం, తనను వేధించటం వల్లనే మనస్థాపానికి గురై ఆత్మ హత్య యత్ననానికి కారణమని తెలిపాడు. అధికారుల వేధింపుల వల్ల డిపోలో కార్మికులందరూ అయోమయాస్థితిలో ఉన్నారని, లక్ష్యయ్ లక్ష స్కీం పేరుతో డబ్బులు రాని రుట్ల డ్రైవర్,కండక్టర్లకు వేధింపులకు గురి చేస్తున్నారని ,వారం లో 6 రోజులు డ్యూటీ చేసిన అత్యవర సెలవులు ఇవ్వడం లేదని, తోటి కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇకనైనా ఆర్ఎం స్పందించి దేవరకొండ డిపోలో కార్మికులపై వేధింపులు జరగకుండా చూడాలని ఆర్టీసీ కార్మికులు కోరుకుంటున్నారు. బాధితుడి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో పిటిషన్ చేశారని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

**రాజీవ్ ప్రేమ్ కుమార్ డిపో మేనేజర్**

వీడియోలో చూపినట్టుగా శంకర్ అనే డ్రైవర్ ఆత్మ హత్య యత్నం అబద్దామని,ఎం శంకర్ కి విధుల పరంగా డిపో అధికారుల నుండి ఎలాంటి ఒత్తిడి లేదని, గతంలోని అతను సెలవులు అన్ని ఉపయోగించుకున్నాడని డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ వివరణ ఇచ్చారు. నిబంధనల ప్రకారం డ్యూటీలు కేటాయించడం,సంస్థ అభివృద్ధికి అందరి సహకారం తీసుకోవడమే తప్ప, ఎవరిని వేదించే ప్రసక్తే లేదని తెలిపారు.



## ఎక్సలెంట్ హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు

మణుగూరు, ఏప్రిల్ 20 (జనంసాక్షి):
మణుగూరు మండలంలోని ఎక్స్ లెంట్ స్టార్ హైస్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పాల్గొని మాట్లాడారు... నేటి విద్యార్థులే-రేపటి పౌరులు ప్రతి ఒక్క విద్యార్థి నైతిక విలువలతో కూడిన చదువు భావి తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినప్పుడే ఈ పాఠశాలకు మంచి పేరు వస్తుందన్నారు. అటువంటి విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు.

చైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మా విద్యా సంస్థ వివిధ శాఖలుగా ఏర్పడి ఉన్నత విద్యా సామర్థ్యాలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటును అందిస్తూ ఉత్తమ విద్యా సంస్థగా ఎదగడం సంతోషంగా ఉంది అన్నారు. అంతేకాకుండా అనేక మంది ప్రముఖులు సంస్థను కొనియాడటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2033 - 2024, విద్యా సంవత్సరానికి గాను చదువుతో పాటు ఇతర సహ పాఠ్య కార్య క్రమంలో విద్యార్థులు సాధించిన విద్యా సామర్థ్యాలను గుర్తించి వారికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్స్ ను సీఐ సతీష్ కుమార్ చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్, యాకూబ్ షరీఫ్, ప్రైమరీ ప్రిన్సిపాల్ సమియానయ్యర్, జీనత్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## ఏఐటీయూసీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి - బి అయోధ్య.

మణుగూరు, ఏప్రిల్ 20 (జనంసాక్షి):
కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతూ... ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఆదెర్ల సురేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..... మండలంలో అనేకమంది చదువుకున్న నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఓ బి కంపెనీలలో కార్మికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో విఫలమవుతున్నారని వారు ఆరోపించారు. సింగరేణిలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికులు భూములు కోల్పోయి ఉద్యోగం లేక నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓబీ కంపెనీ స్థానికులకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గల సుధాకర్ , ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు,( జి . వి)కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు రాము, అవినాష్,, బోసెట్టి సంపత్ ,ప్రసాద్, అన్వర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

**- పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత..**



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్20( జనం సాక్షి):
సంస్థాన్ నారాయణపురం రాబోయో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం కాయమని పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడెం సాయి కిషోర్ నేత ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేర్చమని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పనిచేస్తమన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ ని అత్యదిక మెజారిటీ తో గెలిపించుకుంటామని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాలు, రైతులు పద్మశాలీలు,సుబిక్షంగా ఉంటారని పేర్కొన్నారు. అందరికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘ అధ్యక్షులు యం డి హకీం ప్రకటన

ఖమ్మం టౌన్,ఎప్రిల్20(జనంసాక్షి)
2024 సంవత్సర డ్రైవర్ల సంఘ సభ్యత్వ రుసుము వసూలు కొరకు ఈ దిగువ బాధ్యులు రశీదు పుస్తకములతో సంప్రదిస్తారని, డ్రైవరు సోదరులు గమనించ గలరని, జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘ అధ్యక్షులు యం డి హకీం తెలిపినారు. 1. ఖమ్మం టౌన్ అధ్యక్షులు, అబ్బు రాములు,2. కొత్తగూడెం డివిజన్ కన్వీనర్,వనమా శ్రీనివాస రావు, 3. భద్రాచలం డివిజన్ కో కన్వీనర్ ,కుంజా రాఘవులు,. 2024 రశీదు పుస్తకాలు జిల్లా ట్రెజరర్ యస్ డి యాకూబ్ వద్ద పొంద గలరు . గతంలో సంఘ బాధ్యులు యల్ గంగన్న సభ్యత్వ రశీదు పుస్తకములు/చార్జీ అప్పగించ లేదు కావున అప్పగించుటకై పత్రికా ముఖంగా కోరనైనది. తదుపరి సంఘ రిజిస్టర్ నంబరు పై ఎవరైనా సభ్యత్వ రుసుములు వసూలు చేస్తున్నారని సంఘం దృష్టికి వచ్చినట్లైతే సదరు వ్యక్తుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి సభ్యులను మోసము చేసి మభ్య పెట్టి నట్లు సంబంధిత వ్యక్తులు శాఖా పరమైన చర్యలు ఎదుర్కొన వలసి వస్తుందని తెలియ చేస్తున్నాము.

## శ్రీరామనవమి బ్రాహ్మాయి మహోత్సవంలో పాల్గొన్న నాయకులు పాశం గోపాల్ రెడ్డి



కొండమల్లేపల్లి ఏప్రిల్ 20 జనంసాక్షి :
గుర్రంపోడు మండల పరిధిలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా అంగరంగ వైభవంగా ఘనంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం గ్రామంలో రథోత్సవాన్ని భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలతో భక్తుల జన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామ ప్రజలు యువకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు వారితో పాటు ఈ కార్యక్రమంలో ఆవుల కుమార్, మనోహర్ రెడ్డి ఆరోజు నారాయణ, శంకర్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడు ఉల్లంఘించిన అధికారులపై వేటు వ్యవసాయ విస్తరణ అధికారి, సీసీ పై వేటు



మర్రిగూడ, ఏప్రిల్ 20, జనం సాక్షి:
ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారులపై వేటు, శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మర్రిగూడ ఇంచార్జ్ ఎంపీపీ కట్కూరు వెంకటేష్ గౌడ్ సందర్శించినప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్, ఐకెపి సెంటర్ ఇంచార్జ్ భారతమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, పై అధికారులకు ఈ విషయం తెలియడంతో శుక్రవారం సోకాస్ నోటీసులు జారీ చేశారు, శనివారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ ఏఈఓ విజయ్ కుమార్ ను నాంపల్లి మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, అలాగే డిఆర్ డిఎ, పిడి నాగిరెడ్డి సిసి భారతమ్మను ఐకెపి సెంటర్ ఇన్చార్జి బాధ్యతల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన

### ఫలక్నామ కాలనీ విద్యార్థులు..

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 20. జనం సాక్షి.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీజీ సెట్ గురుకులం 2024 ఫలితాల్లో నారాయణపురం మండల కేంద్రంలోని ఫలక్నామ కాలనీకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఎస్.కె ఆఫియా చౌటుప్పల్ గురుకులం, చిలువేరు సిరివెన్నెల తుఫాన్ పేట గురుకులం, చెలివేరు వరుణ్ , బోల్ల సాయి రక్షిత్, చిలువేరు నిహాల్ సర్వేలు గురుకులం, చిలువేరు యాదర్శి సింహ మునుగోడు గురుకులం లో సీట్లు సాధించారు. ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులకు కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పాషా, చిలువేరు శంకర్, సింగం కృష్ణ, బాకారం శీను, చిలివేలు రమేష్, చిలువేరు నరేందర్, చిలువేరు శివ, షేక్ హర్షద్ పాల్గొన్నారు.



## ఎండ వేడిమి నుండి కార్మికులను రక్షించండి..

### పని వేలలు మార్చండి: జీఎం కు ఏఐటీయూసీ నాయకుల వినతి..



ఇల్లందు ఏప్రిల్ 20(జనం సాక్షి)
ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో శనివారం సింగరేణి ఉపరితల గనుల్లో పని వేళలు మార్చాలని స్థానిక జీఎం జాన్ ఆనంద్ కి వినతిపత్రం అందజేశిన ప్రతినిధి బృందం ఈసందర్బంగా డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ.. రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండంతొ కార్మికులు విధులు నిర్వహించడం ఇబ్బందులు పడుతున్నారాని ఎండ వేడిమి రోజు45 డిగ్రీలపైగా తీవ్రత ఉంటుందని తీవ్రమైన వడగాల్పులు వీస్తున్నాయి అని ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు విధులు నిర్వహించడం మూలానా కార్మికులు ఆనారోగ్యంకు గురిఅయ్యో ప్రమాదం ఉందని వారు అన్నారు అందువలన కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం వేంటనె పనివేళల్లో మార్చాలని వారు డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, సంజీవ చారి,హూసేన్, టిజేఎస్ జిల్లా ఉపాద్యక్షులు గుగులొత్ కృష్ణ, బానోత్ బాలాజీ,తిరుపతి, అజ్మీరా కిషోర్, లచ్చిరామ్, వెంగళ రవి, రంజిత్, దాట్ల శ్రీకాంత్,జక్కుల శ్రీనివాస్, సిద్దార్థ్,ఖాదర్,తిరుమల రావు, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు బహుకరణ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 20 (జనంపాక్షి) :
రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు గట్టయ్య సెంటర్ లో గల రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్లో శనివారం 25 మంది దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో తయారుచేసిన కృత్రిమ పాదాలను ఉచితంగా పంపిణీ చేశారు . అమెరికాలోనే దేశరాజు రవి మరియు శైలజ ఖమ్మం జిల్లా ఎన్నారై ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసినారు . ఈ సందర్భంగా దీనికి సహకరించిన దొడ్డపనేని హరినాథ్ (యుఎస్ఏ) అభినందించినారు . అమెరికాలో స్థిరపడిన మాతృదేశాన్ని మర్చిపోకుండా సహాయం చేస్తున్న దాతలను వక్తులు కొనియాడారు . ఈ పంపిణీ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కే వెంకటరెడ్డి , డీఎన్ఎఫ్ చైర్మన్ బోనాల రామకృష్ణ , ప్రతినిధి బైయ్యన బాబురావు , రోటరీ ట్రస్టు కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , కార్యదర్శి పి.ముత్తయ్య , ఐ.రామకృష్ణ , బి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .

## బతుకమ్మ చీరలకు సంబంధించిన నిధులు 50 కోట్లు విడుదలపై కృతజ్ఞతలు తెలియజేసిన కమర్తపు మురళి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 20(జనంపాక్షి):
గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు మూడు సంవత్సరాలుగా బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయిలను సిరిసిల్ల మరమగ్గాల వారికి చెల్లించవలసినవి దాదాపు 300 కోట్ల ఉన్నాయని 2020 నుంచి 2024 వరకు మినిమం నాలుగు సంవత్సరాలు బతుకమ్మ చీరలు తీసుకోవడమే గాని వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాకీలు చెల్లించలేదని అట్టి బాకిలలో 50 కోట్ల లను సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో నిధులు విడుదల చేశారని అందుకని వారికి తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి పద్మశాలి బంధుమిత్రులు మరియు చేనేత కార్మికుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . సకాలంలో మిగతా బాకీలను కూడా చెల్లిస్తారని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు . కాబట్టి చేనేత కార్మికులందరూ అధైర్య పడద్దని పేర్కొన్నారు . అలాగే గత ప్రభుత్వంలో ఆగిపోయిన చేనేత బంధు గాని , చేనేత బీమా గాని , చేనేత భరోసా గాని , త్రిఫ్ట్ స్కీం కు సంబంధించిన బకాయాలను కూడా చేనేత కార్మికులకు చెల్లించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వం వెన్నుదండగా ఉంటదని ఆకాంక్షిస్తున్నామని అన్నారు .

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.

దేవరకొండ, జనం సాక్షి
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జన్మదిన వేడుకలు టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహాలక్ష్మి మహిళా మండలి ఆశ్రమ వృద్ధాశ్రమంలో. వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి. కృష్ణయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిందన్నారు శంషాబాద్ ఎయిర్పోర్టు,ఫ్లై ఓవర్స్, ఐటీ, సాంకేతిక పరిజ్ఞానంతో హైదరాబాద్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. 75వ పడిలోకి అడుగిడుతున్న నిత్య యవ్వనుడు 46 ఏళ్లపాటు ప్రజాసేవలో తరించిన ధన్యుడు తెలుగువారికి రేపటి వెలుగు చూపిన ప్రకాశకుడు తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన దార్శనికుడు తెలుగు జాతి ఆత్మవిశ్వాస ప్రతిష్ఠాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు కంకణబద్ధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో. నేరడుకొమ్ము మండల అధ్యక్షుడు. కోతి యుగంధర్ రెడ్డి. చందంపేట మండల అధ్యక్షుడు. బ్రహ్మాచారి. పట్టణ అధ్యక్షుడ నీల సుమన్ చందంపేట మండల ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీను టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు వసుకుల రాజేష్ జరుపుల జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# వెంపటి పాఠశాల నుండి గురుకులానికి 18 మంది విద్యార్థుల ఎంపిక..

## చిత్తలూరి వెంకట్రాం నరసమ్మ.. ప్రధానోపాధ్యాయురాలు

తుంగతుర్తి ఏప్రిల్ 20 (జనంసాక్షి):
తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 18 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామ నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు ఎంపికైన 18 మంది విద్యార్థులలో 13 మంది బాలికలు 5 గురు బాలురు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి అత్యధికంగా విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం సంతోష దాయకమని అన్నారు. మా పాఠశాలకు వివిధ గ్రామాల నుండి వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యార్థులకు గురుకులాల్లో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతో నేడు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇందుకు విశేషంగా కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియ



జేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య,పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, రమాదేవి, మంజుల లు అభినందలు తెలిపారు.

# జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు-2024 ముగింపు కార్యక్రమం

మేళ్లచెరువు (జనం సాక్షి న్యూస్)
స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు నందు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు సందర్భంగా తెలంగాణా రాష్ట్ర అగ్ని మాపక అధికారుల సౌజన్యంతో సంస్థ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు మరియు మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరిగినదితెలిపారు.ప్రభుత్వ అగ్ని మాపక అధికారులు చెప్పన సూచనలు తప్పని సరిగా పాటించాలి అలాగే ఇంటి నందు గ్యాస్ ఉపయోగం లో మహిళలు



చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి అని అన్నారు.రానున్న వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండి పరిశ్రమలో కానీ, ఇంటి వద్ద కానీ ఇటువంటి అగ్ని ప్రమాదాలు జాగ్రత్త వహించాలని కార్మికులకు, మహిళలకు సూచన చేశారు.అలాగే 2024-25 వ సంవత్సరము జిరో ఫైర్ ఆక్సిడెంట్ సంవత్సరం గా పని చెయ్యాలి అని కార్మికులను, ఉద్యోగులను కోరారు.ఈ సందర్భంగా ఫైర్ డిపార్ట్మెంట్ వారు చేసిన డెమోలు అలాగే అగ్ని ప్రమాదాలు, హోమ్ సేఫ్టీ, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఫుడ్ సేఫ్టీ, చైల్డ్ సేఫ్టీ మీద వేసిన వీడియో డెమోలు అందరిని ఎంతో ఆకట్టు కొన్నాయి.అగ్ని మాపక వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన స్లోగన్, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అంద చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్ సింగ్, సీపీపీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఏజియం శ్రీనివాస్ సేఫ్టీ అధికారులు సూర్య నారాయణ, వేణు నాయుడు, ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య, సెక్యూరిటీ సిబ్బంది, కాలనీ మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరిక

చింతలపాలెం (జనంసాక్షి)
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరికి చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నకేశి వెంకయ్య,ఉపాధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేశాల



పద్మ దశరథ రామయ్య,చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రావణి,చింతలపాలెం మండల సోషల్ మీడియా అధ్యక్షులు దొంగల కార్తీక్,నాయకులు కలగొట్ల రామిరెడ్డి,ఎలగాల సైదేశ్వర రావు,రేపూరి రాంబాబు,గుజ్జుల యర్ర రెడ్డి,కలగోట్ల నరసింహారెడ్డి,వీరయ్య మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గానుగుబండ అంగన్వాడి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ దినోత్సవం



తుంగతుర్తి ఏప్రిల్ 20,(జనంసాక్షి): తుంగతుర్తి మండల కేంద్రంలోని గానుగుబండ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ శోభ శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు చాలా కీలక దశ అని ఈ దశలో పిల్లలకు అందించే ప్రేరణ అనుభవాలు వారి భవిష్యత్తుకు సంపూర్ణ అభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుందని పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత పౌష్టికాహారం ప్రాధాన్యత గూర్చి తల్లులకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీలు వాటి పాత్ర పిల్లలలో భాషా,సామాజిక భావోద్వేగా మరియు సృజనాత్మకత పరంగా పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాది వేయడం జరుగుతుందని పోషకాహార లోపానికి వ్యతిరేకంగా పిల్లల మరణాల రేటు మరియు పాఠశాల డ్రాప్ అవుట్ పిల్లలను తగ్గించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని చెప్పారు .అనంతరం అంగన్వాడీ టీచర్ పిల్లల బరువులు తూకం వేయడం ,పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టులను పంపిణీ చేయడం జరిగింది., త్రీ ప్లస్, ఫోర్ ప్లస్ పిల్లలకు అభివృద్ధి మైలురాళ్లు అనగా పిల్లల మానసిక కండరాల అభివృద్ధి మేధో వికాసం పిల్లలు ఎదుగుదల చూస్తూ పిల్లల ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్యను అసెస్మెంట్ కార్డులో ఇచ్చారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి శోభ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్ ,సరిత ,ఫిరోజ్ బేగం ఆయా మణెమ్మ ,ప్రమీల తల్లిదండ్రులు ఉష ,నవ్య ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు వడ దెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఉపాధి హామీ కూలీలకు ఓఅర్.ఎస్ ప్యాకెట్ లు పంపిణీ

## పిఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి



కోదాడ టౌన్ ఏప్రిల్ 20 ( జనంసాక్షి )
ఉపాధి హామీ కూలీలు వడ దెబ్బ కు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ పిఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.శనివారం కోదాడ మండల పరిధిలోని గుడిబండలో ఉపాధి హామీ కూలీలకు ఆరోగ్య శాఖ సరఫరా చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్ లను పంపిణీ చేసి మాట్లాడారు ఎండ తీవ్రత లేని సమయంలో పనులు చేసుకోవాలన్నారు.తగిన జాగ్రత్తలతో వడ దెబ్బ తగులకుండా పనులు పూర్తి చేయాలన్నారు.నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు.పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.ఓఅర్ ఎస్ ద్రావణం తరుచుగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భూతం బిక్షం,ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# రెండో రోజుకు చేరిన కోదండ రాముడి ప్రతిష్టాపన మహోత్సవాలు

## నేడు దేవతా మూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన

నేరేడుచర్ల (జనంసాక్షి) :
నేరేడుచర్ల పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న కోదండ రాముడి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి.ఆలయ నిర్మాణ కమిటీ పర్యవేక్షణలో వేద పండితుల సారధ్యం లో అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి.ఉదయం మండప పూజ,వేద స్వస్తి,మూలమంత్ర హోమాలు, మహాస్నవనం, మండప పూజలు శాస్త్రోక్తంగా సాంప్రదాయ బద్ధంగా జరిగాయి.పలువురు దంపతులు పీటలపై కూర్చొని హోమాల్లో ,పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవతా మూర్తులకు,మూల విరాట్ లకు, ధ్వజ స్తంభాలకు తాము వెంట తెచ్చుకున్న ఆవు పాలు,ఆవు నెయ్యి, తేనే తదితర పంచామృతాలతో సతీ సమేతంగా స్వహస్థాలతో అభిషేకించి పులకించి పోయారు.

**నేడు వైభవంగా దేవతా విగ్రహాలు ధ్వజస్తంభాల ప్రతిష్టాపన**

ప్రతిష్టాపన మహోత్సవాలలో చివరి అంకమైన దేవతా మూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఆదివారం నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికత తొణికిసలాడేలా నిర్మించిన ఆలయంలో వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికి దేవతామూర్తులను గర్భాలయంలోకి చేర్చి యంత్రస్థాపన అనంతరం ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు.

**నేడు 25వేల మంది భక్తులకు మహా అన్నదానం**

ప్రతిష్టాపన మహోత్సవాలకు పట్టణ ప్రజలు బంధుమిత్రులు, ఆడపడుచుల తో కలిసి విశేష రీతిలో తరలి రానున్న భక్త జనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది.ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ చలువ పందిళ్ళు వేశారు. ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం 25 వేల మందికి ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు విశాలమైన స్థలంలో పెద్ద ఎత్తున స్టాల్స్ అలాగే వాహనాల పార్కింగ్ స్థలాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.





## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం సాధించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంది కావున ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శనివారం ఉద్యాన అధికారులు, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ, డ్రిప్ కంపెనీ, సిబ్బందితో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 10600 ఎకరాల సాగు లక్ష్యం ఉందని అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసుకొని, ఈ సంవత్సరం జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం సాధించాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందించే రాయితీలను రైతులకు వివరించి, నీటి వసతి ఉన్న రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు, కన్న జగన్, వి.స్రవంతి, అనిత, ఆయిల్ ఫామ్ మేనేజర్ జె.హరీష్, జూనియర్ మేనేజర్ శశికుమార్,ఫీల్డ్ ఆఫీసర్లు, క్షేత్ర సహాయకులు, వివిధ డ్రిఫ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజీవ్ ప్రాంగణం వేదిక సభా స్థల ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### -ఎండి. అజీజ్ పాషా, గెల్లి రవి



హుజూర్ నగర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి): నేడు జరగబోయే ఎన్నికల సన్నాహక సమావేశం రాజీవ్ ప్రాంగణం వేదిక, సభా స్థల ఏర్పాట్లను శనివారం హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం సాయంత్రం జరుగుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ ఇంటి ఎదురుగా సభ స్థలం రాజీవ్ ప్రాంగణం వేదిక ఏర్పాట్లను హుజూర్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ గెల్లి రవి అర్చన, టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎ అబ్దుల్ మజీద్, పాశం రామరాజు, రేడపొంగు రాము, జింజిరాల సైదులు, గుండా పని కుమారి, క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేయాలి

### జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి



హుజూర్ నగర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి): ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునని జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని జేకే హస్పటల్ లో సమత అనే పేషెంట్ కి ఒక యూనిట్ ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని పేషెంట్ కుటుంబ సభ్యులు జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి కి తెలియచేయడంతో, వెంటనే స్పందించి ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ మేళ్లచెరువు కి చెందిన ఆర్ఎంపి రమేష్ తో మాట్లాడి, హాస్పిటల్ దగ్గరకు తీసుకవచ్చి రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్బంగా ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి మాట్లాడుతూ ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మం. ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్ప పని, ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు, మూడు సార్లు రక్తదానం చేయొచ్చు అన్నారు. హుజూర్ నగర్, జిల్లా వ్యాప్తంగా మేము రక్తదానం చేస్తూ, చేపిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.

## కొండమల్లేపల్లిలో నేడే మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్స్ నూతన ప్రారంభోత్సవం




కొండమల్లేపల్లి ఏప్రిల్ 20 జనంసాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్ రోడ్ లో గల విష్ణు షాపింగ్ మాల్ మూడో అంతస్తులో ఆదివారం నాడు మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్స్ నూతన ప్రారంభోత్సవం ఉంటుందని విష్ణు షాపింగ్ మాల్ మేనేజింగ్ పార్టనర్స్ చీదెళ్ల వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం ఉదయం 5:25 నిమిషాలకు వాస్తు, గణపతి, నవగ్రహ పూజలు, 9:45 నిమిషాలకు సత్యనారాయణ స్వామి వ్రతం, 11: 5 నిమిషాలకు శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణోత్తముల కమనీయ, కడురమణీయంగా జరిగే వేడుకకు అందరు విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించగలరన్నారు. ఈ సందర్భంగా విష్ణు షాపింగ్ మాల్ మేనేజింగ్ పార్టనర్ చీదెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం వ్యాపార,విద్యా, వైద్య, ఉద్యోగ, నిర్మాణ రంగాలతో పాటు ప్రతి రంగంలోనూ అభివృద్ధి లోను కొండమల్లేపల్లి దేవరకొండ నియోజవర్గానికే ప్రామాణికంగా నిలిస్తుందన్నారు కొండమల్లేపల్లి పట్టణం సత్వర అభివృద్ధిలో శరవేగంగా విస్తరిస్తున్న ప్రాంతమని పట్టణంలో ఉన్నత నిర్మాణం, విలువలతో అత్యున్నత సౌకర్యాలతో రూపొందించబడింది అన్నారు దినదినాభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో విష్ణు షాపింగ్ మాల్ మూడో అంతస్తులో మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్స్ నూతనంగా ప్రారంభిస్తున్నామని మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్స్ లో సెంట్రలైజ్డ్ ఏసీ సౌకర్యం ఆహ్లాదకరమైన వాతావరణంలో 200 నుండి 1000 మంది కెపాసిటీ గల విశాలవంతమైన డైనింగ్ హాల్స్ సౌకర్యం ఉంటుందని వివాహాది శుభకార్యాలు, జన్మదిన వేడుకలు, శారీ ఫంక్షన్, ఎంగేజ్మెంట్స్, రిసెప్షన్స్ లతోపాటు అన్ని రకాల విందులకు మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్స్ లక్జరీ హాల్స్ తో సౌకర్యం ఉంటుందని తెలిపారు వాటితో పాటు స్వాగత్ రెసిడెన్సి లో డీలక్స్, లగ్జరీ రూమ్స్, మీటింగ్ హాల్ సౌకర్యం ఉంటుందని వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, అన్ని వర్గాల ప్రజలు మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్స్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విష్ణు షాపింగ్ మాల్ మేనేజింగ్ పార్టనర్ చీదెళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు.





## మహిళా అభివృద్ధే లక్ష్యంగా మహిళల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్న మన దేశ ప్రధానిని మళ్ళీ గెలిపించాలి

నల్గొండటౌన్, ఏప్రిల్ 20 (జనంసాక్షి): బిజెపి జిల్లా కార్యాలయంలో మహిళా అభివృద్ధే లక్ష్యంగా మహిళల అభ్యున్నతి కొరకు ఎంతో కృషి చేస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా మే 13 తేదీన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ బంగారు శృతి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, నల్గొండ పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్,నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, మందడి కరుణ, శానంపూడి రజిత, నల్గొండ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావేల కాశమ్మ, శకుంతల, సీనియర్ నాయకురాలు సులోచన, నీరజ, లక్ష్మీ ప్రసన్న, దాసోజు అరుణ మరియు పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్లమెంట్ పరిధిలోని మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల నివారణకు కృషి చేయాలి

### సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ప్రస్తుత సమాజంలో సాంకేతికత పెరిగి అదే స్థాయిలో అంతర్జాల ఆర్థిక మోసాలు పెరిగినాయని జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు శనివారం ఎస్పీ కార్యాలయం నందు పోలీసు సిబ్బందికి సైబర్ మోసాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సామాజిక మాధ్యమాలకు బలమైన పాస్ వర్డ్ పెట్టుకోవాలని, పుట్టిన తేదీలు, ఫోన్ నంబర్ లాంటి పెట్టుకోవడం వల్ల మన ఫేస్ బుక్ లాంటి అకౌంట్స్ సైబర్ మోసగాళ్ళు హ్యాక్ చేస్తున్నారని అన్నారు. మొబైల్ నందు యాప్స్ ను డౌన్లోడ్ చేసే క్రమంలో ఫోన్ అనుమతలు ఇవ్వడం వల్ల కూడా సైబర్ మోసాలకు గురవుతామని అన్నారు. సైబర్ నేరాల తీరుపై జిల్లా పోలీస్ కళా బృందం వారు సాంస్కృతిక పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ఐ అన్వర్, కళాబృందం సభ్యులు, ఆర్మడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రబాబు జన్మదినం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

### - నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్



హుజూర్ నగర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా హుజూర్ నగర్ తెలుగు తమ్ముళ్లు పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు కి ఆయురారోగ్యాలు కలగాలని, మనోధైర్యంతో ముందుకు సాగాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి , హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పూర్తి ఆరోగ్యంతో తెలుగు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని , మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకునే విధంగా భగవంతుడు ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మ గానీ వెంకటేశ్వర్లు , పట్టణ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చల్ల వంశి, గరిడేపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గౌడ్, పాండు నాయక్ , సైదులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ అభివృద్ధి మోదీతోనే సాధ్యం

చింతపల్లి ఏప్రిల్ 20(జనంసాక్షి)
దేశ అభివృద్ధి మోదీతోనే సాధ్యమవుతుందని మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలో 45 వ బూత్ లో బూత్ కోఆర్డినేటర్,అధ్యక్షులు వడ్లకొండ.మల్లేశ్ యాదవ్ ఏరుకల యాదగిరి ల ఆధ్వర్యం లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపుకై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని నిరుపేదల కోసం కరోనాకాలం నుండి ఇప్పటివరకు మరో ఐదు సంవత్సరాల వరకు ఉచిత రేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ది మహిళల ఆత్మగౌరవం కాపాడే దిశగా నిరు పేదల కోసం స్వచ్ఛ భారత్ పేరుతో అనేక మందికి మరుగుదొడ్లు నిర్మించారు.. భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ మహేష్, వడ్లకొండ దేవేందర్ ,నేతల హేమంత్, వి రిషికేష్, వి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## వాహనదారులు జర పైలం

**మూల మలుపులో నిలిపిన వాహనాలతో ప్రమాదాలకు అవకాశం**



దేవరకొండ ఏప్రిల్ 20(జనంసాక్షి)
దేవరకొండ - మల్లేపల్లి రోడ్డుపై దేవరకొండ పట్టణంలోని మూలమలుపు వద్ద ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంకు సంబంధించిన వాహనములు ప్రమాదంగా మారాయి. పట్టుబడిన వాహనములు కాబట్టి ఆ వాహనములు నెలల తరబడి నిత్యం అక్కడే ఉంటాయి. రోడ్లు మెరుగుపడడంతో మల్లేపల్లి నుండి దేవరకొండకు వచ్చే వాహనములు వేగంగా వస్తూ ఉంటాయి,ఆ వాహనములు సరిగ్గా మూలమలుపు వద్దా నిలపటం ద్వారా ప్రమాదకరంగా మారాయి. ఎక్సైజ్ కార్యాలయం చుట్టూ జన సంచారం, అందులోనూ వేసవి సెలవులు ఉండడంతో ,వాహనాల దగ్గర రోడ్డుపై చిన్నపిల్లలు, ప్రజలు ఉన్న విషయం మల్లేపల్లి నుండి వస్తున్న వాహనదారులకు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది ప్రమాదాలు జరగకముందే వెంటనే స్పందించి ఆ వాహనములను మూలమలుపు అడ్డంగా లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 20 (జనంసాక్షి):
పల్లెర్ల గ్రామానికి చెందిన తుంగ యాదగిరి మరణించడం జరిగింది వారి కుమారుడు తుంగ నరేష్ చదువుకున్న 2007-2008 పదోవ తరగతి స్నేహితులు11000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేసి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఇలాంటి సమయంలో అండగా వుంటున్న స్నేహితులను చూసి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసుఖాలలో స్నేహితులకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో శేఖర్ మహేష్ నగేష్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి: బొమ్మరబోయిన కేశవులు

**నార్కట్ పల్లి కామినేని మెడికల్ కళాశాలలో ఓటరు చైతన్య కార్యక్రమం:విద్యావంతులు తప్పనిసరిగా ఓటు వేయాలి**

నార్కట్ పల్లి ఏప్రిల్ 20 (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికలలో విద్యార్థులు యువత ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలనీ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా బొమ్మరబోయిన కేశవులు అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ నార్కట్ పల్లి కామినేని మెడికల్ కళాశాలలో సంయుక్తంగా నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లు బాధ్యతా యుతంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరక్షరాస్యులు పేదలు ఓటింగ్ లో పాల్గొంటూ తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. కానీ పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు కొంతమంది ఓటుకు దూరంగా ఉండటం జరుగుతుంది. ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికలలో హైదరాబాదులో అతి తక్కువగా ఓటింగ్ శాతం నమోదవడం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. సమాజంలో ప్రతి వ్యక్తి ప్రతిఫలం పొందుతున్న చదువుకున్న వారు ఓటు హక్కు వినియోగించుకోకపోవడం విడ్డూరమని అన్నారు ఇప్పటికైనా ఓటు వేయని వారు తమ వైఖరిని మార్చుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలలో అక్రమాల నిరోధానికి సి విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అక్రమాలపై ఫిర్యాదు చేయాలని అన్నారు. దుశర్ల సత్యనారాయణ మాట్లాడుతూ మన రాజ్యాంగం సుప్రీం అని అన్నారు ఎన్నికలలో ఉన్న కలుపును మహిళలు తమ ఓటుతో ఏరిపారియేలనీ సూచించారు. కామినేని సూపర్డెంట్ కల్నల్ డాక్టర్ ఎడ్విన్ లూథర్ మాట్లాడుతూ విద్యార్థులు



ఓటు హక్కు పై అవగాహన పెంచుకొని పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, కామినేని మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రంగారావు,పిఆర్వో కిరణ్, సందీప్, ఎండి సాధత్ అలి, కామినేని మెడికల్ కాలేజీ సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహా వీర హనుమాన్ శోభాయాత్ర కరపత్రం ఆవిష్కరణ..



సంస్థాన్ నారాయణపురం.ఏప్రిల్ 20. జనం సాక్షి.
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహావీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కరపత్రాలను శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న ఉదయం 4గంటలకు గ్రామంలో హనుమాన్ దేవాలయాలలో అభిషేకాలు పూజా కార్యక్రమాల అనంతరం అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నుండి 7 గంటలకు హనుమాన్ విగ్రహ రథోత్సవ ర్యాలీ నారాయణపురం పురవీధుల గుండా ఉంటుందని తెలిపారు.హిందువుల ఐక్యత కోసం నిర్వహించే ఈ యొక్క శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు,వీర హనుమాన్ భక్త బృందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతాయుతంగా

## తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



నల్గొండటౌన్, ఏప్రిల్ 20(జనంసాక్షి)
ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న యువత, విద్యార్థులు, చదువుకున్న వారు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ, కామినేని మెడికల్ కళాశాల సంయుక్తంగా శనివారం నార్కెట్ పల్లి లోని కామినేన్ మెడికల్ కాలేజీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. దేశంలో లోకసభ ఎన్నికలు ప్రారంభమయ్యాయనీ ఐదు దశలలో జరగనున్న ఎన్నికలలో ఇప్పటికే మొదటి దశ ఎన్నికలు జరిగాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలనీ సూచించారు. ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరక్షరాస్యులు, పేదలు ఓటింగ్ లో పాల్గొంటూ తమ ఓటు హక్కును ఎక్కువ శాతం వినియోగించుకుంటున్నారనీ చెప్పారు. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు కొంతమంది ఓటుకు దూరంగా వుండటం వల్ల ఓటింగ్ శాతం తక్కువ నమోదవుతున్నధని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో హైదరాబాద్ లో తక్కువ ఓటింగ్ శాతం మాత్రమే పోల్ అవడం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. సమాజం నుంచి ప్రతి మనిషి ప్రతి ఫలం పొందుతున్నందున, ఓటింగ్ విషయంలో చదువుకున్న వారు, ఓటు వేయని వారు తమ వైఖరి మార్చుకోవాలని స్పష్టం చేశారు. విద్యావంతులు దీనిని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థులు వంద శాతం ఓటింగ్ లో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అధికార యంత్రాంగం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని, ఓటర్లుగా మన వంతు భాధ్యత మనం నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలనీ సూచించారు. ఎన్నికలలో అక్రమాల నిరోధానికి సి-vigil ఆఫ్ ని డౌన్లోడ్ చేసుకుని అక్రమాలపై పిర్యాదు చేయాలని కోరారు. జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుషార్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని చెప్పారు. నాయకులు అందరు ప్రజలకు సేవకులని చెప్పారు. మన రాజ్యాంగం సుప్రీం అని వివరించారు.ఎన్నికలలో వున్న కలుపును మహిళలు తమ ఓటు తో ఏరిపారేయాలనీ సూచించారు. కామినేని ఆసుపత్రి సూపరిన్డెంట్కల్నల్ డా. ఎడ్విన్ లూథర్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు పై అవగహన పెంచుకొని పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, కామినేని మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.రంగారావు, పీఆర్వో కిరణ్, సందీప్, అజ్మాత్, ఎం.డీ. సాధత్అలీ, కామినేని మెడికల్ కాలేజీ సిబ్బంది, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, మెడికల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తనిఖీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి:సిపిఎం

చిట్యాల ఏప్రిల్ 20 (జనంసాక్షి)
తనిఖీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న చిట్యాల శ్రీ బాలాజీ గ్యాస్ ఏజెన్సీ చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల డిప్యూటీ తహసీల్దారు రాగ్య నాయక్ మెమోరాండం సమర్పించడం జరిగింది అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సబ్సిడీ గ్యాస్ లు ఇస్తున్నామని చెప్తున్నా ఏజెన్సీ వాళ్ళు మాత్రం రాత్రికి రాత్రి ప్రభుత్వ అధికారులకు తెలవకుండా గుండ్రాంపల్లి గ్రామంలో డప్పు చాటింపు చేసి గ్యాస్ వినియోగదారులు ఆధార్ కార్డు, 230 రూపాయలు చెల్లించి మీ ఇంటికి తనిఖీ చేయడానికి వచ్చిన వారికి ఇవ్వాలని చెప్పడంతో గ్రామంలో వినియోగదారులు చాలామంది శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల కంపెనీ ఏజెంట్లకు డబ్బులు చెల్లించారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల వారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల్లో మెరిసిన గిరిజన బిడ్డలు

నేరేడుచర్ల (జనంసాక్షి)
: నేరేడుచర్ల మండలం పులగంబండ తండా ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 2024 -25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలలో విజయకేతనం ఎగురవేసి గురుకుల విద్యాలయ ప్రవేశార్హత సాధించారు. ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీధర్ శిక్షణలో తరగతిలో ఆరుగురికి ఆరుగురు గురుకుల సీట్లు సాధించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.చత్రు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, కార్యదర్శి ఇంజమూరి వెంకట్, ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీధర్ కృషిని అభినందించారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్నిసద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో చదువులతో ఉన్నత స్థానాలలో నిలవాలని ఎంఈఓ కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సైదమ్మ విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## వదదెబ్బకు ఉచితంగా హెూమియోపతి మందు పంపిణి



కారేపల్లి, ఏప్రిల్20(జనంసాక్షి) : వడ దెబ్బ నుండి రక్షణకు మీడియా మిత్రులకు జర్మనీ హెూమియోపతి మందును ఉచితంగా పంపిణి చేస్తున్నట్లు హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికపండ్ల అశోక్ తెలిపారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ వేసవీ తీవ్ర ఎండలతో వడ దెబ్బ బాధితుల సంఖ్య పెరుగుతున్నారన్నారు. హెూమియోపతితో దీర్ఘాకాలిక వ్యాధులతో పాటు వ్యాధులు దరి చేరకుండా చేసుకోవచ్చాన్నారు. మీడియాలో పనిచేసే సోదరులకు వడదెబ్బ నుండి రక్షణకు జర్మనీ హెూమియోపతి మందును 21వ తేదిన ఉచితంగా పంపిణి చేయనున్నట్లు తెలిపారు. కారేపల్లి శివాలయ మండపంలో మందును పంపిణి చేయటం జరుగుతుందని దీనిని మీడియా మిత్రులు వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ 9989310141 సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షప్రధానకార్యదర్శులు భీమవరపు శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు కోశాధికారి పాలిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సీటు సాధించిన పోలంపల్లి విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు



కారేపల్లి, ఏప్రిల్20(జనంసాక్షి) : కారేపల్లి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పర్షిక రోషిణి వైరా బాలిక గురుకులంలో సీటు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం అజ్మీర వీరునాయక్ తెలిపారు. గురుకుల ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపిన రోషిణి సీటు సాధించిందన్నారు. పీఎస్ పోలంపల్లి విద్యార్థులు ప్రతి ఏడు గురుకులం, మోడల్ స్కూల్, ఏకలవ్య, బెస్ట్ అవైలబుల్ విద్యాలయాల్లో సీట్లు సాధిస్తూ సత్తా చాటుతున్నారన్నారు. నాణ్యమైన విద్యతో పాటు దాతల సహకారంతో దుస్తులు, పుస్తకాలు, స్టేషనరీ వంటివి అందిస్తున్నట్లు తెలిపారు. వైరా గురుకులంలో సీటు సాధించిన రోషిణిని హెచ్ఎం అజ్మీర వీరునాయక్, ఉపాధ్యయులు కామల్ల సుందర్, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి లు అభినందించారు.

## వివాహ వేడుకలో డీలర్ల సంఘం నాయకులు



కారేపల్లి, ఏప్రిల్20(జనంసాక్షి) : కారేపల్లి మండలం మాణిక్యారం రేషన్ డీలర్ కుర్సం నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు కారేపల్లి మండలం రేషన్ డీలర్స్ ఆసోసియేషన్ నాయకులు హాజరైనారు. శనివారం మాణిక్యారంలో జరిగిన ప్రధాన వేడుకకు డీలర్స్ ఆసోని యేషన్ నాయకులు దారావత్ భద్రునాయక్, బానోత్ తారాచంద్, మూతి వీరస్వామి ఎల్లబోయిన వెంకన్న, కేలోత్ సూర్యకుమార్, దారావత్ శ్రీనివాస్, ఎట్టి నాగేశ్వరరావు, వీరభద్రం, నాగేశ్వరారవు, నాగరత్నం, మంగతాయారు, వీరభద్రమ్మ, అభిమన్యు, బానోత్ బాసు లు హాజరై వధువును ఆశీర్వదించారు.

## నేడు కారేపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం హాజరుకానున్న ఎంపీలు వద్దిరాజు, నామా

కారేపల్లి, ఏప్రిల్20(జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కారేపల్లి మండల పరిధిలోని బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం కారేపల్లిలో నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రణాళిక, ప్రచారంపై చర్చించటం జరుగుతుందన్నారు. 100 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలలో భ్రమలు తొలగుతున్న తరణంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో కారేపల్లి మండలంలో బీఆర్ఎస్ సత్తా చాటునుందన్నారు. మండలంలో బలమైన కార్యకర్తలు ఉన్న బీఆర్ఎస్ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని పార్లమెంట్ ఎన్నికలలో అధిక మెజార్టీ తేవటంతో సమిష్టిగా నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, వైరా నియోజకవర్గ ఇంచార్జీ బానోత్ మదన్‌లాల్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హాజరైకావాలని కోరారు.

## గ్రామాల్లో గ్రామదేవతల ప్రతిష్ట సందడి



కారేపల్లి, ఏప్రిల్20(జనంసాక్షి) :
కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా, పాతకమలాపురం గ్రామాల్లో గ్రామదేవతల ప్రతిష్టా మహెూత్సవాలను గ్రామస్తులు కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్నారు. ప్రతిష్టా మహెూత్సవాలు శనివారం ప్రారంభమైనాయి. గ్రామంలో మామిడి. అరిటి తోరణాలతో అలంకరించారు. వేదపండితులు యాగశాలలో దంపతులచే హెూమాలు, నూతనంగా ప్రతిష్టించబోయే విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. 21వ తేదిన విగ్రహాల ఊరేగింపు, కుంకుమ పూజలు, గ్రామ అష్టదిగ్భధం, 22న యంత్ర, మూర్తి ప్రతిష్టల సందర్భంగా గ్రామదిగ్భంధనతో గ్రామానికి రాకపోకల నిషేధిస్తూ గ్రామస్తుల కాపాల, బలిహరణ, మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం ఉంటుందని ప్రతిష్ట నిర్వాహణ కమిటిలు తెలిపాయి. 23న నూతనంగా ప్రతిష్టించిన గ్రామదేవతలైన బద్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు లకు బోనాల సమర్పణతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా ఐదు రోజుల పాటు మధ్యపానం, మాంసాహారం గ్రామంలో నిషేదిస్తున్నట్లు కమిటీ తెలిపింది.

## నేడు సూర్యాపేటలో కవిరాజ్ 56వ కవి సమ్మేళనం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): మనం వికాస వేదిక ఆధ్వర్యంలో కవి రాజ్ 56వ కవి సమ్మేళనంను మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన నేటి సాయంత్రం ఐదు గంటలకు జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ హాజరు కానున్నా రు. 56వ కవిరాజ్ సాహితి పురస్కారాన్ని ప్రముఖ కవి వాగ్గేయకారులు సిద్ధార్థకు ఈ ఏడాది ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని ప్రముఖ కవులతో కవి సమ్మేళనం నిర్వహించి మంచి కవితలకు కవి రాజ్ బహుమతులు ప్రముఖ న్యాయవాది జె.శశిధర్ ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్ట్ పామర్తి శంకర్, కవి, విమర్శకులు ఎస్.రఘు, వికాస్ విద్యాసంస్థల చైర్మన్ కె.రామదాస్, ప్రముఖ కవులు జి.వెంకటేశ్వర్లు, తుల శ్రీనివాస్ ,శీల అవిలేను, వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, సరికొండ నరసింహారాజు, ప్రముఖ కవులు, సాహితి ప్రియులు తదితరులు పాల్గొననున్నారు.



## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన పుట్టపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల..

**-గురుకులాల్లో సీట్లు సాధించిన 23 మంది పుట్టపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..**

**లి-పాఠశాలలో విద్య వాలెంటర్ ను నియమించి ప్రతినెల తన వేతనాన్ని అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి..**

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 20. జనంసాక్షి.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీజీ సెట్ గురుకులం 2024 ఫలితాల్లో మండలంలోని పుట్టపాక గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 38 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు సర్వేల్, చౌటుప్పల్, మునుగోడు, తుఫాన్ పేట ,తుంగతుర్తి, మోటకొండూరు, ఆలేరు గురుకులాల్లో సీట్లు సాధించారు. ఎలాంటి కోచింగ్ లేకుండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృషితోనే ప్రతి సంవత్సరం గురుకుల పరీక్షల్లో పుట్టపాక విద్యార్థులు సత్తా చాటుతున్నారు. పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి పాఠశాలలో విద్యా వాలంటరీ నియమించి ఎంపిటిసికి వచ్చే రూ . 5000 వేల ప్రతినెల విద్యా వాలంటీర్ కు అందిస్తున్నారు. గురుకులాల్లో సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎంపిటిసి మర్రి వసంత నర్సిరెడ్డి కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, హేమలత, పద్మావతి, సంతోష్ కుమారి, సునీత, రజిని పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మల్లెపల్లి సావిత్రమ్మ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి..



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 20 జనం సాక్షి. మాజీ మంత్రి వర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సావిత్రమ్మ మృతి చెందడంతో శనివారం కుటుంబ సభ్యులను కలిసి పరమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు బరిలో లింగాల రవికుమార్



రఘునాథ పాలెం, ఏప్రిల్ 20 (జనం సాక్షి)
గత 25 ఏళ్లుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగుతున్న బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది అన్నపరెడ్డిపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఐ సభ్యత్వాన్ని స్వీకరించి 1992 ఇంటర్మీడియట్ కళాశాలలో లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించిన రవికుమార్ ప్రభుత్వ విద్యాసంస్థలు సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వసతి సౌకర్యాల కల్పన స్కాలర్షిప్ లు మెస్ చార్జీల పెంపుదలపై అనేక ఉద్యమాలు నిర్వహించారు అనంతరం రాజకీయ పార్టీల్లో చురుకైన పాత్రను నిర్వహించి 1999లో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘాన్ని స్థాపించి అంబేద్కర్ జయంతి వర్ధంతి సభలను నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తూ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ పలు సేవా కార్యక్రమాలను లింగాల చేపట్టారు అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర పేద వర్గాల చైతన్యం అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రవికుమార్ రాజీలేని పోరాటాలు నిర్వహించారు దళిత చైతన్య సదస్సులు ప్రజా చైతన్య బేరి కార్యక్రమాలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సెమినార్లు నిర్వహించి విద్యార్థులలో సామాజిక చైతన్యాన్ని దేశభక్తిని పెంపొందించి బహుమతులు అందజేశారు 2006 లో విజయవాడలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన లింగాల రవికుమార్ రాష్ట్రంలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాలు పేద వర్గాలు నిరుద్యోగులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ఉద్యమ కార్యాచరణ ద్వారా పలు సమస్యలను నాటి ముఖ్యమంత్రులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి లింగాల కృషి చేశారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వాలు దారి మళ్లించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం దళిత గిరిజన సంఘాలతో కలిసి లింగాల ఉద్యమాలు నిర్వహించారు 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా అంబేద్కర్ చైతన్య యాత్ర అంబేద్కర్ చైతన్య బాట నిర్వహించిన లింగాల రవికుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర పేద వర్గాలలో చైతన్యాన్ని కలిగిస్తూ వారి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి వేలాది కిలోమీటర్లు యాత్ర నిర్వహించారు ఈ చైతన్య యాత్రలో తాగునీటి సమస్య దళిత గిరిజనులపై దాడులు హత్యాచారాలు కుల వివక్షత నిర్మూలన దళితవాడలో స్మశాన వాటికల ఏర్పాటుకు రవికుమార్ కృషి చేశారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విద్యార్థులు యువత పేద వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అంబేద్కర్ చైతన్య యాత్రలో గుర్తించి నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని పలుమార్లు కలిసి సమస్యలను నివేదించి సంబంధిత అధికారుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రవికుమార్ నిరంతరం కృషి చేయడం తన దినచర్యలో ఒక భాగం ఎంతోమంది ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు తమకు జరుగుతున్న వివక్షత అన్యాయాలపై లింగాల పోరాడేవారు .



## రామిశెట్టి మనోహర్ తల్లి దండ్రులను పరామర్శించిన ఎంఎల్ఏ రాగమయి

పెనుబల్లి, ఏప్రిల్ 20(జనం సాక్షి )
యూత్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి మనోహర్ నాయుడు తల్లి దండ్రులను శనివారం పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామంలో సత్తుపల్లి ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలుసుకొని పరామర్సించారు,మనోహర్ నాయుడు ఇటీవల అనారోగ్యం కారణం గా హైదరాబాద్ హాస్పిటల్ లో అత్యవసర చికిత్సపొందుతున్నసందర్భం గా మనోహర్ నాయుడు తల్లి దండ్రులను కలుసుకొనిపరామర్శించారు, ఈ సందర్భంగా తండ్రి రామిశెట్టి సాంబశివరావు ఆరోగ్యపరిస్థితులను కూడాఅడిగి తెలుసుకొన్నారు,మనోహర్ త్వరగా కోలుకోవాలనికోరుతూ ధైర్యం చెప్పారు, ఎంఎల్ఏ వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,చీకటి రామారావు,సోమరాజు సీతారామారావు,యడ్ల వెంకటేశ్వరావు,పొట్లపల్లి వెంకటేశ్వరావు,పసుమర్తి విశ్వనాథ్, మిట్టపల్లి కిరణ్ కుమార్,యడ్లనరసింహారావు, గోపిశెట్టి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# ప్రమాదకర ఫాసిస్ట్ బిజెపి ఆర్ఎస్ఎస్ లను ఓడించండి

## రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు




ఖమ్మం బ్యూరో,ఎప్రిల్20(జనంసాక్షి)
బడా కార్పొరేట్ వర్గాలు అదానిఅంబానీలకు అనుకూలంగా భారతదేశాన్ని, ప్రజలను మధ్యయుగాలలోకి తీసుకుపోవ డానికి మూఢనమ్మకాలను, మనువాద చాందస భావాలను నూరిపోస్తూన్నారని, భారత రాజ్యాంగాన్ని మార్చి వేయటానికి కుట్రలు జరుగుతున్నాయని మతోన్మాద జినోసైడ్ నుండి లౌకిక విలువలను కాపాడుకొనుటకు 18వ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి అధ్యక్షత ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల జనరల్ బాడీ జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశానికి పోటు రంగారావు ముఖ్యవక్త గా ప్రసంగిస్తూ భారతదేశ వందల వేల సంవత్సరాల నుండి అన్ని మతాలకు నిలయమైనదని, అంటరాని వారు ముస్లింలలో, క్రిస్టియన్లలో చేరారని, నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార శక్తులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, చరిత్రకారులు, లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. మైనార్టీలకు పౌ రసత్వం లేదంటున్నారని, గుజరాత్,అహ్మదాబాద్, మణిపూర్ లలో మైనార్టీలను ఊచకోత కోశారని, వారసత్వాన్ని నిరూపించుకోవాలని లేనియెడల, కాన్సన్ట్రేషన్ క్యాంపులలో బంధించడానికి అస్సాంలో జైళ్ల ను కట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే ఫాసిస్టు సిద్ధాంతమని, మెజారిటీ మైనార్టీలుగా ప్రజలను విభజిస్తూ, కుల వ్యవస్థను పోషిస్తూన్నారనీ, శ్రమజీవుల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని, బ్రిటిష్ వాళ్ళను వ్యతిరేకించలేదని, మూడు రంగుల జెండాను ఎగురవేయలేదని, జర్మనీలో హిట్లర్ నరమేధం కొనసాగించినట్లుగా ఆర్ఎస్ఎస్ నేడు దేశంలో నరమేధాన్ని కొనసాగిస్తుందని, జైశ్రీరామ్ అనేవాళ్లు లంపెన్ శక్తులుగా మారారని, ఫాసిజం వస్తే కనీస ప్రజాసామిక హక్కులు ఉండవని, ప్రతిపక్షాలను కూడా ఉండనివ్వరని, ప్రతిపక్షాలపై సిబిఐ, ఈడి,ఐటి లను ఉపయోగించి అణచి వేస్తుందనీ ఆయన ఆవేద వ్యక్తం చేశారు. అస్సాం ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్ అశోక్ చౌహాన్, సి ఎం రమేష్ లపై అవినీతి ఆరోపణలు వస్తే బిజెపిలో చేర్చుకున్నారని, వారు వెంటనే సుద్దులు అయిపోయారని, విలువల గురించి మాట్లాడటం హాస్య స్పదంగా ఉందనిఆయన విమర్శించారు. ప్రశ్నించిన రచయితలను జర్నలిస్టులనుభీమా కోరేగాం కేసులో ఇరికించి జైళ్లల్లో పెట్టినారనీ, సుధా భరద్వాజ్,సోమాసేన్, అరుణ్ ఫెరిరాలను నిర్భంధిస్తున్నారని ఆయన అన్నారు. ఉ పా కేసులు అమాయక ప్రజలపై మోపుతున్నారనిఆయనన్నారు.బిజెపి ఫాసిస్టు పార్టీ 100 సంవత్సరాల నుండి స్కూలు శాఖలో నిర్వహిస్తుందనీ, రామరాజ్యం తెస్తానని హింసా కాండను తెస్తుందనిఆయనన్నారు. ఇండియాలో ఆధునిక ఫాసిజం అమలవుతుందని, దేశంలో నరమేదాన్ని అమలు చేస్తున్నారని జస్టిస్ లోయను అమి త్ షా నాయకత్వంలో హత్య చేశారని, కనీస పార్లమెంటరీ బూర్జువా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఫాసిజాన్ని ఓడించేది కార్మిక వర్గ ఐక్య పోరాటాలు అనీ, దేశంలో కార్మికులు కర్షకులు పేదలు మతోన్మాద పాసిస్ట్,కార్పొరేటు కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించడానికి ఇండియా కూటమికి ఓటేయాలని ఆయన ఆయన పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర అరుణ, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఉమ్మడి జిల్లా కమిటీ నాయకులు బుర్ర అచ్చయ్య, బందెల వెంకయ్య,ముద్దా బిక్షం, కెచ్చల కల్పన, కల్లూరి కిషోర్ అమర్లపూడి రాము,నూపా భాస్కర్,కంగాల కల్లయ్య, బుర్ర వెంకన్న, శాంతయ్యావి అజయ్, ఆర్ బోసు, సీవై పుల్లయ్య,ఆవుల అశోక్, జి రామయ్య, కే అర్జున్ రావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, శిరోమణి, ఝాన్సీ,మంగతాయి,పి శోభ, బీరెల్లి లాజరు,గంటా శ్రీనివాసరావు, ఎస్ కే లాల్ మియా, తిమ్మిడి హనుమంతరావు,కోలేటి నాగేశ్వరరావు,నామాల ఆజాద్,కే శ్రీనివాస్,ఏ శరత్, ఎన్వి రాకేష్, వి వెంకటేష్, డి శ్రీనివాసరావు, పాశం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మతం మంచిని మానవత్వాన్ని నేర్పాలి..
## మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే.
## షేఖ్ అబ్దుల్ బాసిత్..

ఖమ్మం టౌన్, ఏప్రిల్20(జనంసాక్షి)
సామాజిక కార్యకర్త బత్తుల శ్రీనివాస్.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజం లో సుఖసంతోషాలు శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్ రామవరం అధ్యక్షులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఈ రోజు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో, స్థానిక రామవరం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో ముస్లిం సోదరుల సహకారం తో జరిగిన ఈద్ మిలాఫ్ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ, అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని భిన్న మతాలూ, విభిన్న సంస్కృతులకు నిలయం అయిన భారత్ దేశం లో ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకుంటూ కలిసి మెలిసి సుఖసంతోషాలను పంచకుంటేనే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని అన్నారు. లెక్చరర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు సమాజంలో మంచి కన్నా చెడు ఎక్కువగా ప్రచారం జరుగుతోంది అని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి వీధి లో మంచి విషయాలు వ్యాపింప చేయాలని కోరారు.సామాజిక కార్యకర్త బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని మతాలు మానవతా విలువలే బోధిస్తున్నాయని వాటి ఆచరణలో పెట్టడమే నిజమైన భక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు బాబా, మస్తాన్, అక్బర్, జావీద్, సంజీవ్, శంకర్ రెడ్డి, అఫ్జల్, జమాత్ జిల్లా అధ్యక్షురాలు పర్వీన్, ఫాతిమా, షేహనాజ్, ష శీరీషా, సర్వస్వతి, అనితా , మంగీలాల్, షమీం, రబ్బానీ, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.



## 11వ వార్డులో బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాల్ గూడకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య సమక్షంలో హస్తం గూటికి చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు ఇన్చార్జి దండంపల్లి వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, దాసరి శంకర్, వాడు యువజన అధ్యక్షుడు దాసరి విజయ్, దండంపల్లి పరశురాం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కాంపల్లి కృష్ణ, ఎస్కే జానీ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఊబిది యాదయ్య, నరసింహ, సాంబెల్, శంకర్,శివ, వెంకటేష్, పి శివ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ టు కాంగ్రెస్ పార్టీ మారినా 200 కుటుంబాలు

**కాంగ్రెస్ గెలుపు.... పేద ప్రజల బ్రతుకులకు మలుపు**

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 20

దేవరకొండ మండలం.తాటి కోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు తాటి కోల్ మాజీసర్పంచ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల మహిళా అధ్యక్షురాలు, తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, భారత్ జోడోయాత్రి,తెలంగాణ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ,జూలూరి ధనలక్ష్మి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, అన్ని మతాలవారు సుఖసంతోషాలతో కలిసిమెలిసి ఐక్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, ఎంపీపీ జాన్ యాదవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిప్పర్తి రుక్మారెడ్డి,ఎంపిటిసి సభ్యులు జూలూరు ఉత్తరమ్మ, మాజీ వార్డు సభ్యులు ఎరుకల అశోక్ గౌడ్,పబ్బు వెంకటేష్,జూలూరు గిరిప్రసాద్, దొంతునేని వెంకటరమణ,బొడ్డు వెంకటయ్య,పల్స కొండయ్య, పల్స అంజి,పాలకూర శివ,పాలకూర ఎల్లయ్య,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ గా ప్రదీప్



సంస్థాన్ నారాయణ పురం. ఏప్రిల్ 20. జనం సాక్షి. భారతీయ జనతా యువమోర్చ (బీజేవైఎం) మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాపర్తి ప్రదీప్ గౌడ్ ని నియమిస్తూ నియామక పత్రం అందచేసిన నల్గొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు వంగూరి రాఖీ ఈ సందర్బంగా రాపర్తి ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ "నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి కి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి కి, మునుగోడు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడెల బిక్షం గౌడ్ కి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు కి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గారికి, నల్గొండ,యాదాద్రి భువనగిరి బీజేవైఎం అధ్యక్షులు వంగూరి రాఖి కి, పట్నం కపిల్ కి, సంస్థాన్ నారాయణపూర్ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ కి, యాదాద్రి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ నామీద నమ్మకం తో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వహిస్తానని, నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి చేరవేసి కేంద్రంలో మళ్లీ బిజెపి సర్కార్ ఏర్పడే విధంగా నా వంతు కృషి చేస్తాను" అని అన్నారు..



## ఘనంగా ముగిసిన ఫైర్ వారోత్సవాలు..

### అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

మధిర ఆర్.సి.ఏప్రిల్20. (జనంసాక్షి)

మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ నందుగల ఫైర్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు శనివారం తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని వివిధ రద్దీకూడళ్ళలో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందనారు. ముఖ్యంగా ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలోనే కాకుండా ప్రకృతి విపత్తుల సమయంలో , రోడ్ ప్రమాదాల, జల ప్రమాదాల సమయంలో కూడా సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. కావున అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది యొక్క సేవలు వినియోగించుకోవాల్సిందిగా ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు కోరారు. ఫైర్ వారోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఫైర్ వారోత్సవాల ముగింపు సమావేశానికి మధిర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది హాజరై ఫైర్ సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది బి నాగేశ్వరరావు, బి అనంతరామిరెడ్డి,బి భాస్కర్, ఎం సతీష్, టీ మోహన్, కె చెన్నారావు జి శ్రీను, కృష్ణ ప్రసాద్, రాంప్రసాద్, సర్వేశ్వరరావులతో పాటు ఎంప్లాయిస్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## తుమ్మల పై దాడి కుట్ర దద్దమ్మ ల పిరికి చర్య దర్యాప్తు చేయాలనీ కాంగ్రెస్ నాయకుల డిమాండ్..

మధిర ఆర్.సి ఏప్రిల్. 20. (జనంసాక్షి)

రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం దమ్ము లేని దద్దమ్మ లే భౌతిక దాడులకు పాల్పడతారు అనితుమ్మల నాగేశ్వరరావు పై దాడి కుట్ర దద్దమ్మల పిరికి చర్య అని సీనియర్ నేత తుమ్మల ముఖ్య అనుచరు లు పుత్తుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మాదాల రామారావు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున, న్యాయవాది చావాలి రామరాజు, ఎర్రగుంట రమేష్, కోమటిడీ శ్రీనివాసరావు,లు విమర్శించారు. శనివారం తుమ్మల అనుచరులు మాట్లాడుతూ విలువైన సిద్ధాంతాలకు నీతి నిజాయితీలకు తుమ్మల నాగేశ్వరరావు మారుపేరు అన్నారు అపర భగీరధుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై జరిగిన ఎన్నికల సమయంలో దాడి కుట్రకు ప్లాన్ చేయటం ప్రజాస్వామ్యంలో సరైంది కాదన్నారు. దాడికి కుట్ర చేసిన శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలనీ వారు కోరారు గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలిచి ముగ్గురు మహా నాయకులు మంత్రి పదవులు చేపట్టారని వారి నాయకత్వంలో జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. కానీ ఫోన్ ట్యాపింగులతో అత్యున్నత రాజకీయ నాయకుల విలువైన జీవితాలను తెలుసుకోవడం మరియు వారిని అంతం చేయాలని కుట్రలు చేయటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు తెలియజేశారు.



### భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని

## జనగాం గ్రామంలో నూతన బూత్ కమిటీల ఎన్నిక



సంస్థాన్ నారాయణపురం.ఏప్రిల్ 20. జనం సాక్షి. సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని భారతీయ జనతా పార్టీ 106,107,108వ బూత్ కమిటీల సమావేశాన్ని ఆ గ్రామ సీనియర్ నాయకుడు బైకాని మల్లేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునబోయిన దేవేందర్ యాదవ్ గారు,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ గారిని మూడోసారి ప్రధానమంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించి మోడీ గారికి మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదిని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు, తదనంతరం 106 వ నూతనబూత్ కమిటీ,అధ్యక్షులుగా:అందోజు యాదగిరి చారి,,ప్రధాన కార్యదర్శిగా :గడ్డం శ్రీకాంత్, 107 వ నూతన్ బూత్ కమిటీ అధ్యక్షులుగా:బైకాని మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా: శనిగల మహేష్, -108వ నూతన బూత్ కమిటీ అధ్యక్షులుగా:సుక్క నరేందర్,ప్రధాన కార్యదర్శిగా:కొన్ రెడ్డి కిరణ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా నియమితులైన బూత్ అధ్యక్షులకు మండల శాఖ తరపున సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం మండల ప్రధాన కార్యదర్శులు బండమీది కిరణ్, కొర్ర శంకర్ చౌహన్ అందోజు నర్సింహా చారి, శ్రీనివాస చారి,మండల జైపాల్, టేకుమట్ల వెంకటేష్,సుక్క లింగస్వామి,సుక్క శంకర్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్ని నివారణ అవగాహన సదస్సు




దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 20

దేవరకొండ పట్టణంలో శనివారం అగ్ని నివారణ అవగాహన కార్యక్రమం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అగ్ని మాపక సిబ్బంది అగ్ని నివారణ చర్యల గురించి మహిళలకు వివరించడం జరిగినది ,వారితో ప్రత్యేకంగా గ్యాస్ సిలిండర్లు లీకైనప్పుడు ఎలా ఆర్పాలి అనే దానిమీద వారితోనే సిలిండర్ ఆర్పించి చూపించడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్నట్లు , కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించినారు. వంటగదిలో గాలి వెలుతురు బాగా ఉండేటట్టు చూడాలని, ఐ ఎస్ ఐ మార్క్ గల ట్యూబ్ ని వాడాలని, ఎల్లవేళలా నీటిని మీ ఇంటిలో నిలువ ఉండేలా చూడలని,గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపి వేయాలని, అటువంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ ఆఫ్ చేయవద్దు, ఎల్పిజి వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయమని అన్నారు. ఇంకా ఎన్నో విషయాలు తెలుసుకోవాలని వాటిని పాటించాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, తాళ్ల సురేష్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, ఆకాష్, రాజ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది %బాఖీ% రాజు నాయక్, వి సునీల్ వర్మ, కే నిరంజన్, ఎం ముత్యాలు, ఏ పరబ్రహ్మం, జయలక్ష్మి, శ్రీలత, పద్మ ,విజయ, జ్యోతి, సుజాత, నాగమణి, ప్రసన్న, భవాని, సంధ్య, కవిత ,ముత్తమ్మ, లక్ష్మి, బైట్ కంప్యూటర్స్,%దీదీ% ఫాతిమా, షైరిన్, అశ్విని, రవి, కార్తీక్, సాగర్, అజయ్, అశ్విని, మొహమ్మద్ అలీ, అరుణ, గీత, భవాని, సంధ్య ,నజీరా, గణేష్, అఫ్రీద్, దినేష్, అంజి, ధనుష్,